www.aksharadarbar.com
శనివారం 03, ఆగస్టు 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :154 | పేజీలు : 04 | వెల : 05

పెట్టుబడులే లక్ష్యంగా..

- విదేశాలకు బయలుదేరిన సీఎం రేవంత్ బృందం
- అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన

04

నకిలీ వైద్యులపై కేసులు

నలుగురు నకిలీ వైద్యులపై హనుమకొండ జిల్లా మడికొండ పోలీసులు కేసులు నమోదు చేశారు. కడిపికొండ ప్రాంతంలో వైద్యులమని చెబుతూ పరిధి దాటి వైద్యం చేస్తున్న ప్రభాకర్, శ్రీహరి, అశోక్ కుమార్, శ్రీనివాసుపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు శనివారం వెల్లడించారు. సదరు వ్యక్తులు ఆర్ఎంపీ, పీఎంపీ అని బోర్డులు పెట్టుకుని, శాస్త్రీయత లేకుండా ఇష్టానుసారం స్టెరోయిడ్స్, ఆంటీ బయోటిక్స్, ఇతర మందులను ఇస్తున్నట్లు గత నెలలో జరిగిన తనిఖీల్లో అధికారులు గుర్తించారు. – అక్షర దర్బార్, మడికొండ

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఇప్పటికే ఉచిత బస్సు పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి పెంపు, రైతు రుణమాఫీ పథకాలు అమలు చేస్తుండగా.. ఇప్పుడు పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఈమేరకు.. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈనెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 119 నియోజకవర్గాల్లో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడానికి రెడీగా ఉన్నట్టు తెలిపారు. అర్హులందరికీ దశలవారీగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ఇస్తుందని స్పష్టం చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క పర్యటించారు. గణపురం మండలం గాంధీనగర్ క్రాస్ రోడ్ లో మైలారం గుట్ట వద్ద రూ. 50 కోట్ల తో 60 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రియల్ పార్క్ నకు మంత్రులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై కీలక ప్రకటన చేశారు. –అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

నెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్లు

02

- భూపాలల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు
- ఐటీ ఇండస్ట్రీస్ తీసుకొస్తాం.. : పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- భూపాలపల్లి జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యటన
- గాంధీనగర్ వద్ద ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన
- రూ. 50 కోట్లతో 60 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

- ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున నిర్మిస్తాం
- తొలి విడతలోనే నాలుగున్నర లక్షల ఇండ్లు
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

8 మంది ఐఏఎస్‌ల బదిలీ

- వికాస్ రాజ్‌కు కీలక బాధ్యతలు
- రవాణా, హౌసింగ్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియామకం
- ఎస్సీ అభివృద్ధిశాఖ కమిషనర్‌గా శ్రీదేవి
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

04

అక్రమ నిర్మాణాల తొలగింపు

హైకోర్టు ఆదేశాలతో ఎఫ్ టీఎల్ పరిధిలోని నిర్మాణాల కూల్చివేత

04

రూ.64 లక్షల గంజాయి పట్టివేత

వివరాలను వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

పెద్ద మొత్తంలో గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాలోని స్మగ్లర్లను వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు నర్సంపేట పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.64 లక్షల విలువచేసే 256 కిలోల గంజాయితో పాటు రెండు కార్లు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం సాయంత్రం మీడియాకు వివరాలను వెల్లడించారు.
- అక్షర దర్బార్, హనుమకొండ

04

ఏసీబీ వలలో తహసీల్దార్

రూ.10 వేలు తీసుకుంటూ అడ్డంగా బుక్

05

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

గాంధీనగర్ వద్ద ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యే

నెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్లు

- ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున నిర్మిస్తాం
- తొలి విడతలోనే నాలుగున్నర లక్షల ఇండ్లు
- రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- భూపాలపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతం
- పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు
- ఐటీ ఇండస్ట్రీస్ తీసుకొస్తం.. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క
- భూపాలపల్లి జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యటన
- గాంధీనగర్ వద్ద ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన
- రూ. 50 కోట్లతో 60 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోంది. ఇప్పటికే ఉచిత బస్సు పథకం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి పెంపు, రైతు రుణమాఫీ పథకాలు అమలు చేస్తుండగా.. ఇప్పుడు పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఈమేరకు.. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈనెలాఖరులోపు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 119 నియోజకవర్గాల్లో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడానికి రెడీగా ఉన్నట్టు తెలిపారు. అర్హులందరికీ దశలవారీగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ఇస్తుందని స్పష్టం చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క పర్యటించారు. గణపురం మండలం గాంధీనగర్ క్రాస్ రోడ్ లో మైలారం గుట్ట వద్ద రూ. 50 కోట్లతో 60 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న ఇండస్ట్రియల్ పార్క్‌నకు మంత్రులు శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై కీలక ప్రకటన చేశారు.

బీఆర్ఎస్ మోసం చేసింది..

వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రతి గ్రామంలో అర్హులైన వాళ్లంతా.. ఇళ్లు నిర్మించుకున్నట్టుగానే తమ ప్రభుత్వం కూడా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మించి ఇస్తుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సీఎం కేసీఆర్.. ఏ వేదికపైకి ఎక్కినా డబుల్ బెడ్ రూం ఇండ్ల గురించి మాయమాటలు చెప్పారని.. తన సొంత నియోజకవర్గంలో నిర్మించిన ఇండ్ల ఫొటోలను పేపర్లలో వేయించుకుని ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో ఓట్లు అడిగారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ కేవలం లక్షన్నర డబుల్ బెడ్ రూం ఇండ్లు మాత్రమే నిర్మించి ఇవ్వగా.. ఇప్పుడు వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలోనే ఏకంగా నాలుగున్నర లక్షల ఇండ్ల నిర్మించబోతున్నట్టు తెలిపారు. మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా నడిపిస్తుందని పొంగులేటి పేర్కొన్నారు. సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిదని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు.. ప్రభుత్వంపై ఆర్థికంగా ఎంత భారం పడుతున్నా రైతు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి వల్ల ప్రజలు ఇబ్బందులు గురయ్యారని, ధరణితో వల్ల వాళ్ళ కొంప మునిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, భూపాలపల్లి, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హామీలన్నీ అమలుచేస్తం..

: మంత్రి శ్రీధర్ బాబు

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉందని, రెండు బ్యారేజీల ఉన్నప్పటికీ గత ప్రభుత్వం వాటి ద్వారా భూపాలపల్లి, మంథని నియోజకవర్గానికి ఒక్క ఎకరానికికైనా నీరందించారా అని ప్రశ్నించారు. అశాస్త్రీయ బద్ధంగా నిర్మించిన కాళేశ్వరం బ్యారేజీ కుంగిపోవడం మనమంతా గమనించామన్నారు. సిగ్గులేకుండా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేశారని మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యే సత్తన్న భూపాలపల్లి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుఉ ఎంతో కష్టపడుతున్నాడని అన్నారు. ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సంకల్పంతోనే ఈరోజు తాము ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశామని, 200 పరిశ్రమలను ఏర్పాటుకు చేస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ధరణిని ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు. ములుగు, భూపాలపల్లి ప్రాంతానికి సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. అతి త్వరలో ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి డీపీఆర్ తయారు చేస్తామని శ్రీధర్‌బాబు స్పష్టంచేశారు. భూపాలపల్లి జిల్లాను, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుత్తామని అన్నారు.

భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ హర్షనీయం : సీతక్క

భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషంగా ఉందని మంత్రి సీతక్క అన్నారు. ఉద్యోగాల వేటలో చాలామంది ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని, శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇండస్ట్రీస్ వల్ల భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని, ములుగులో కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగం కోసమే తెలంగాణ ఉద్యమం అని చెప్పిన గత పాలకులు పది సంవత్సరాలుగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసంచేశారని మండిపడ్డారు. ధరణి తెచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని, రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా అమలు చేస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని, స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రుణమాఫీ జరిగిందని, మళ్లీ ఇప్పుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేశామన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

విద్య, వైద్యానికి పెద్దపీట

- ప్రభుత్వ దవాఖానల్లో కార్పొరేట్ వైద్యం
- భూపాలపల్లి ఆసుపత్రికి సిటీ స్కాన్, ప్రొఫెసర్ల కోసం చర్యలు
- మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క
- వంద పడకల దవాఖానలో ఔషధాల గోదాం, వైద్యాధికారుల క్యాంటీన్ ప్రారంభం

అక్షరదర్బార్, భూపాలపల్లి: ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రూ. 3.60 కోట్లతో నిర్మించిన ఔషధాలు భద్రపర్చే గోదాం, రూ.27 లక్షలతో నిర్మించిన వైద్యాధికారుల క్యాంటీన్‌ను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావుతో కలిసి మంత్రులు శనివారం ప్రారంభించారు. అనంతరం వైద్యాధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అభివృద్ధికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను ఆదేశించారు. రోగనిర్ధారణకు సిటీ స్కాన్ ఎంఆర్ఐ, ప్రొఫెసర్ల నియామకానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్య సేవలు కోసం వరంగల్, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా ఇక్కడే పూర్తిస్థాయిలో మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ములుగు, మంథని ప్రాంత ప్రజలు వైద్య సేవలకు వస్తుంటారని, కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సిబ్బంది ఖాళీల వివరాల నివేదిక అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో టీజీఐఎస్ఎస్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, ట్రేడ్ యూనియన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, పర్యవేక్షకులు డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

మొక్కను నాటుతున్న మంత్రులు, ఎమ్మెల్యే

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్

- బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి
- బాలాజీ టెక్నో స్కూల్లో మాక్ ఎలక్షన్స్

అక్షర దర్బార్, నర్సంపేట: విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట మండలం లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్లో మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన నమూనా ఎన్నికల బ్యాలట్ పేపర్స్ ఆవిష్కరించి, మాట్లాడారు. ఎన్నికల విధానం పట్ల విద్యార్థులంతా సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నాయకత్వ లక్షణాలను విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని తెలిపారు. ఉత్తమ లక్షణాలు కలిగిన యువత చేతుల్లోనే భారత దేశ భవిష్యత్తు ఉందనీ, మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని మీరంతా ఉత్తమ నాయకులుగా ఎదిగి రేపటి భారతదేశాన్ని ప్రగతి పథంలో నడిపించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాగా, ఎన్నికల విధానాన్ని తలపించేలా విద్యార్థులు నాయకులుగా తమ ప్రచార ఆర్భాటాన్ని ప్రదర్శించారు. వారికి కేటాయించిన ఎన్నికల గుర్తులను ప్రచారం చేసుకుంటూ తమకు ఓటు వేయాలని తమతోటి విద్యార్థులను అభ్యర్థిస్తూ ఆసక్తికరంగా ఉపన్యసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు వేస్తున్న ఉపాధ్యాయులు

ఓటు వేస్తున్న చైర్మన్ రాజేంద్రప్రసాద్ రెడ్డి

అక్షర ది స్కూల్లో మాక్ పోలింగ్

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని అక్షర ది స్కూల్ లో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పోలింగ్ కు చైర్మన్ రాజేంద్రప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం

అక్షర దర్బార్, నర్సంపేట : జాబ్ క్యాలెండర్ విడుదలపై మహిళా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు వర్షం వ్యక్తం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మహిళా నాయకురాలు కావ్య, అనిత మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 30 వేల ఉద్యోగ నియామకాలు, సకాలంలో డీఎస్సీ నిర్వహణ, గ్రూప్ 2 వాయిదా, జాబ్ క్యాలెండర్ వంటి నిర్ణయాలు తీసుకుంటూ విద్యార్థి నిరుద్యోగుల పక్షపాతిగా నిలిచారన్నారు. ప్రస్తుతం జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రిపేర్ అయ్యే పరీక్ష తేదీ ప్రకటన ద్వారా పక్కా ప్రణాళికతో చదివి, విజయం సాధిస్తారని అన్నారు. కార్యక్రమంలో భాగ్యశ్రీ, రమ్య, ప్రవలిక, శిరీష, రజిత, వెన్నెల, అనుష, రూప, మధులత, సరిత పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విద్యార్థులు

స్థానిక సమరానికి సై

- పోటీ చేసేందుకు యువత ఆసక్తి
- సర్వేలు చేయించుకుంటున్న యువత
- ఈ సారి అన్ని పార్టీల్లో రెబల్స్ బెడద..

అక్షర దర్బార్, పరకాల : రాబోయే పంచాయతీ ఎన్నికల్లో యువత పోటీలో ఉండేందుకు సై అంటున్నారు. పరకాల, నడికూడ, శాయంపేట, ఆత్మకూరు, దామెర మండలాల్లోని గ్రామాల్లో ఉన్నత చదువులు చదువుతూ ఊరికి దూరంగా ఉన్న యువత సర్పంచ్ ఎన్నికల్లో నిలబడేందుకు గ్రామాల్లో ఉన్న తమ స్నేహితుల ద్వారా సర్వేలు చేయించుకుంటున్నారు. రాజకీయాలంటే పెద్దగా ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. రాజకీయాల్లోకి రావడానికి మక్కువ చూపుతున్నది. అందుకు పంచాయతీ ఎన్నికలను అవకాశంగా మలుచుకోవాలని ఎంతో మంది యువకులు భావిస్తున్నారు. అటు రాజకీయ హోదాను అనుభవించేందుకు, అదే సమయంలో ఇటు ప్రజా సేవ చేయొచ్చన్న ఆలోచనతో చాలా మంది యువ నేతలు పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. ఊరిలో అధికారం చెలాయించవచ్చనే భావనతో ఎంతో మంది సర్పంచ్ పీఠంపై కన్నేశారు. దీంతో స్థానిక సర్పంచ్ గడువుకాలం ముగియక ముందే సిద్ధమైన యువత సరంజామా సర్దుకొని ఎంత ఖర్చుకైనా వెనకాడేది లేదని పోటీలో నిలబడి గ్రామంలో సత్తా చాటాలని ఆశతో ఉన్నారు. పార్టీలు టికెట్లు ఇవ్వకుండా స్వతంత్ర అభ్యర్థులుగా ఉండేందుకు సిద్ధమని పార్టీల్లో ఉన్న వారు కూడా రెబల్ అభ్యర్థులుగా వేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ప్రతి గ్రామంలో సర్పంచ్ పోటీలో పదిమంది ఉంటారనేది జనాలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే గ్రామాలలో సర్పంచ్ ఎన్నికలపై చర్చ వేడెక్కుతోంది. అందులో భాగంగా ఆదివారాలు దావతులంటూ యువతకు పార్టీలు ఇస్తున్నవైనం లేకపోలేదు. ఒకప్పటిలాగా పార్టీలకు కట్టుబడి ఉండే ఆలోచనలో యువత లేదు తమ సత్తా చాటి గ్రామ అభివృద్ధిలో యువత మార్క్ వేయాలని ఆలోచనతోనే ముందుకు వెళ్తున్నట్లు సమాచారం. ఇతర దేశాలలో ఉన్న వారు సైతం తమ మిత్రులకు సహాయం చేసేందుకు వస్తున్నారనేది ఒక సమాచారం. సర్పంచ్ ఎన్నికల్లో ఇతర దేశాలలో సెటిల్ అయిన వారు కూడా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు చర్చ లేకపోలేదు. ఏదేమైనా ఈ ఎన్నికల్లో సర్పంచ్ పదవి అనేది గెలవడం చాలా క్లిష్టంగానే మరే అవకాశం ఉంది. దానికి తగ్గట్టు పాత నాయకులు కూడా పావులు కదుపుతూ తమకే సీటు దక్కించుకోవాలని పార్టీలో నాయకులను కోరుతున్నట్లు సమాచారం.

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మండలంలోని సూరారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి శనివారం ఎంఎస్పీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ మండల శాఖ ఇన్చార్జీ తుడిచర్ల దుర్గయ్య మాట్లాడుతూ.. సుదీర్ఘకాలంగా పోరాటం చేసి ఎస్సీ, ఎస్టీల వర్గీకరణకు ఎన్నో అవంతరాలు ఎదురైనా ఎదుర్కొని నిలబడిన గొప్ప నాయకుడని, ఎస్సీ ఎస్టీల్లో ఏబీసీడీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయమని అన్నారు. ఈ తీర్పుతో మంద కృష్ణ మాదిగ కల నెరవేరిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొయ్యల మల్లయ్య, ఎమ్మెస్పీ నాయకులు లక్ష్మణ్, వెంకటస్వామి, శ్రీనివాస్, సుమన్ పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

'స్వచ్ఛత-పచ్చదనం' విజయవంతం చేయాలి

అక్షర దర్బార్, మహాదేవపూర్ : పలిమేల మండలంలో ఈనెల 5 నుండి 9 వరకు జరిగే స్వచ్ఛత-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీ ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసిన ఆయన గ్రామాల్లో రోజు వారీగా విలేజ్ టీమ్ లు పాల్గొనే విధంగా చూడాలని ర్యాలీలు, ఎస్సే రైటింగ్, కాంపిటీషన్లు, శ్రమదానం, వన మహోత్సవం, శానిటేషన్ తదితర కార్యకలాపాలపై వివరించారు. సమావేశంలో మెడికల్ ఆఫీసర్ రఘురాం, ఐసీడీఎస్ సూపర్వైజర్ శోభారాణి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పెట్టుబడులే లక్ష్యంగా..

- విదేశాలకు బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి బృందం
- అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన
- పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ..
- ఆగస్టు 14న హైదరాబాద్‌కు తిరిగి రాక..
- 4న మంత్రి శ్రీధర్‌బాబు,
- 5న మరో మంత్రి కోమటిరెడ్డి కూడా..

అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటనకు శనివారం బయలుదేరి వెళ్లారు. ఆగస్టు 14 వరకు ఈ పర్యటన కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతికుమారి, ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ఆగస్టు 4న మంత్రి శ్రీధర్‌బాబు, 5న మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా అమెరికా పర్యటనకు బయలుదేరుతారు. వీరు అక్కడ రేవంత్ బృందంతో కలుస్తారు. ఈ నెల తొమ్మిదో తేదీ వరకు న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో పర్యటించి పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ కానున్నారు. ఎనిమిది రోజులు అమెరికాలో, రెండు రోజులు దక్షిణ కొరియాలో సీఎం బృందం పర్యటిస్తుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించనున్నారు.

- ఇది రెండో సారి..

విదేశీ పర్యటనలో భాగంగా రేవంత్ బృందం పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశాలున్నాయి. అమెరికాలోని ప్రవాస భారతీయులతోనూ సమావేశమవుతారు. సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఇవాళ న్యూయార్క్‌కు చేరుకుంటుంది. ఈనెల 4న న్యూజెర్సీలో ఓ కార్యక్రమంలో పాల్గొంటారు. 5వ తేదీన న్యూయార్క్‌లో కాగ్నిజెంట్ సీఈవో, సహా ఆర్‌సీఎం, టీబీసీ, కార్నింగ్, జోయిటస్ సంస్థల ప్రతినిధులతో భేటీ అవుతారు. అలాగే ఆర్గా సీఈవో రామకృష్ణ, పీ అండ్ వో సంస్థ సీవోవో శైలేష్ జెజురికర్, ర్యాపిడ్ ఏడుగురు ప్రతినిధులతో సమావేశమవుతారు. ఈనెల 6న పెప్సికో, హెచ్‌సీఏ ఉన్నతాధికారులతో సమావేశమైన తరువాత న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకుంటారు. ఈనెల 7న ఛార్లెస్ స్క్వాబ్ హెడ్, మహాత్మాగాంధీ మెమోరియల్ ప్లాజా సందర్శన, ఐటీ సేవల సంస్థలతో రౌండ్ టేబుల్ సమావేశం ఉంటాయి. 8న కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈవో, ఆరమ్, అమ్‌జెన్, రెనెసాస్, అమాట్ సంస్థల ప్రతినిధులతో సమావేశమవుతారు. 9న గూగుల్ సీనియర్ ప్రతినిధులతో భేటీ ఉంటుంది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియా సియోల్ చేరుకుంటారు. 12వ తేదీన సియోల్‌లో యూయూ ఫార్మా, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీ, ఎల్ఎస్ హోల్డింగ్స్, హ్యుందాయ్ మోటార్స్ ప్రతినిధులు సహా ఆ దేశ ఉన్నతాధికారులతో సమావేశమవుతారు. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూయంగ్ టాయ్‌తో భేటీ ఉంటుంది. ఈనెల 14న ముఖ్యమంత్రి బృందం హైదరాబాద్‌కు రానుంది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పెట్టుబడుల కోసం రేవంత్‌రెడ్డి విదేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి.

ఏసీబీ వలలో తహశీల్దార్

- రూ.10 వేలు తీసుకుంటూ అడ్డంగా బుక్

అక్షరదర్బార్, పెద్దపల్లి : పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం తహసీల్దార్ జాహిద్ పాషా ఏసీబీకి పట్టుబడ్డాడు. ఓదెల మండలం కొమురే గ్రామానికి చెందిన రైతు తిరుపతికి మండలంలోని పందిళ్ల గ్రామ శివారులో కొంత భూమి ఉంది. ఈ భూమి పట్టా కోసం తహసీల్దార్ జాహిద్ పాషాను పలుమార్లు కలిశాడు. భూమి పట్టా చేయడానికి ముందుగా రూ. 50 వేలు డిమాండ్ చేశాడు. దీంతో మూడు విడతల్లో రూ. 15 వేలు, రూ. 20 వేలు, రూ.15 వేలు ముట్టజెప్పా డు. అయినా భూమి పట్టా కాకపోవడంతో పెద్దపల్లి కలెక్టర్‌కు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో భూమి ధరణిలో నమోదై పాస్ పుస్తకం వచ్చింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రైతుకు ఫోన్ చేసి భూమి పట్టా అయ్యిందని, మళ్లీ రూ.10 వేలు ఇవ్వాలని ఒత్తిడి చేశాడు. దీంతో రైతు ఏసీబీని ఆశ్రయించాడు. శనివారం నగదు తీసుకుంటుండగా తహసీల్దార్ జాహిద్ పాషాను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

8 మంది ఐఏఎస్‌ల బదిలీ

- వికాస్ రాజ్ కు కీలక బాధ్యతలు
- రవాణా, హౌసింగ్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియామకం
- ఎస్సీ అభివృద్ధిశాఖ కమిషనర్ గా శ్రీదేవి

అక్షర దర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో మరోసారి ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. రవాణా, హౌసింగ్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. కమర్షియల్ ట్యాక్స్ శాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవిని షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది ప్రభుత్వం. సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్యతలు అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ప్రస్తుతం ఈయన ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఉదయ్ కుమార్‌ను మార్కెటింగ్ శాఖకు మార్చారు. ప్రియాంకను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా మార్చారు. ఈమె ఇప్పటి వరకు సూర్యాపేట అడిషనల్ కలెక్టర్‌గా ఉన్నారు. చంద్రశేఖర రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు. ఇప్పుడు ఆయన సహకార శాఖలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఉన్నారు. శ్రీనివాస్ రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా బదిలీ చేశారు. ప్రస్తుతం వరంగల్ వాణిజ్య పన్నుల విభాగం కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

- హైకోర్టు ఆదేశాలతో ఎఫ్ టీఎల్ పరిధిలోని నిర్మాణాల కూల్చివేత

అక్షర దర్బార్, వరంగల్: హై కోర్ట్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పోలీసుల సహకారంతో శనివారం ఉదయం జీడబ్ల్యూఎంసీ పరిధిలోని ఎఫ్ టిఎల్ పరిధిలో గల 19 అక్రమ నిర్మాణాలను తొలగించడం జరిగింది. బల్దియా సిటీ ప్లానర్ శైలజ సారథ్యంలో కోట చెరువు ఎఫ్ టిఎల్ పరిధిలో 4, చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో 8, నిర్మాణాలతో పాటు హనుమకొండ జిల్లా పరిధి బంధం చెరువు ఎఫ్ టిఎల్ లో ఉన్న 7 నిర్మాణాలైన ఏసిసి షెడ్స్, కాంపౌండ్ వాల్స్ ను తొలగించారు.

పురపాలక సంఘం సమావేశంలో పాల్గొన్న అధికారులు

నాగారం స్వచ్ఛదనం - పచ్చదనం

అక్షర దర్బార్, మేడ్చల్ మల్కాజిగిరి/నాగారం: నాగారం పురపాలక సంఘము కార్యాలయ నందు శనివారం వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బందితో "స్వచ్ఛదనం–పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం 12:00 గంటలకు సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సమావేశం నందు చైర్మన్ మాట్లాడుతూ "స్వచ్ఛదనం– పచ్చదనం"కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 5 నుండి 9 వరకు రోజు వారి షెడ్యూల్ ప్రకారం ప్రతి వార్డు నందు స్వచ్ఛదనం– పచ్చదనం"కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శనం, రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు చెట్లను నాటాలి..

- పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

అక్షర దర్బార్, మేడ్చల్ మల్కాజిగిరి / నాగారం : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డ్, శివ శంకర్ నగర్ కాలనీ నందు పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి రాజేందర్ కుమార్, 14 వ వార్డు కౌన్సిలర్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, 4 వ వార్డు బుద్ధవరం తిరువెంగళ లక్ష్మి కౌన్సిలర్ 5 వ వార్డు కౌన్సిలర్ అన్నమ రాజు లావణ్య, రాజకీయ నాయకులు, అన్నమ రాజు సురేష్ మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిందితుల వివరాలను వెల్లడిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా

రూ.64 లక్షల గంజాయి పట్టివేత

- 2 కిలోల చొప్పున 128 ప్యాకెట్లలో గంజాయి ప్యాక్
- ముఠాలోని ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు
- రెండు కార్లు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలను వెల్లడించిన సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షర దర్బార్, హనుమకొండ: పెద్ద మొత్తంలో గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాలోని స్మగ్లర్లను వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు నర్సంపేట పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.64 లక్షల విలువచేసే 256 కిలోల గంజాయితో పాటు రెండు కార్లు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం సాయంత్రం మీడియాకు వివరాలను వెల్లడించారు. భూపాలపల్లి జిల్లా గొర్లవీడు తండాకు చెందిన బానోతు బాబు కుమారస్వామి, నేరేడు పల్లి గ్రామస్తుడు నస్పూరి కుమారస్వామి కారు డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. వీరికి మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలకు చెందిన జలెంధర్, అంగోతు రాజేందర్, ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా డొంకరాయికి చెందిన ముకుందతో పరిచయం ఏర్పడింది. సులువుగా డబ్బు సంపాదించడానికి గంజాయి వ్యాపారాన్ని ఎంచుకొని ఈ ఐదుగురు కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఏపీలోని డొంకరాయి పరిసర ప్రాంతాల్లో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు రహస్యంగా తరలిస్తూ గంజాయిని ఎక్కువ ధరకు విక్ర యిస్తున్నారు. ఈ క్రమంలో డొంకరాయి గ్రామంలో 250 కిలోల గంజాయిని కొనుగోలు చేసి రెండు కిలోల చొప్పున 128 ప్యాకెట్లలో ప్యాక్ చేసి కార్లలో ఇతరులకు అనుమానం కలగకుండా భద్రపరిచారు. డొంకరాయి నుంచి భద్రాచలం, మహబూబాబాద్ మీదుగా నర్సంపే టకు పెద్ద మొత్తంలో కార్ల ద్వారా గంజాయి తరలిస్తు న్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ఈ మేరకు శనివారం ఉదయం టాస్క్ ఫోర్స్, నర్సంపేట పోలీసులు నర్సంపేట పట్టణ శివారులో గల కమలా పురం వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. పోలీసులను గుర్తించిన నిందితులు తప్పించుకుని పారిపోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో అప్రమత్తమైన పోలీసు లు నిందితులకు కార్లను అడ్డగించి తనిఖీ చేశారు. కా ర్లలో గంజాయి ప్యాకెట్లు గుర్తించి నిందితులు బాబు కు మారస్వామి, నస్పూరి కుమారస్వామిలను అరెస్టు చే శారు. పెద్ద మొత్తంలో గంజాయిని తరలిస్తున్న ముఠా లోని స్మగ్లర్లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, నర్సంపేట ఏసీపీలు మధుసూదన్, కిరణ్ కుమా ర్, టాస్క్ ఫోర్స్, నర్సంపేట ఇన్ స్పెక్టర్లు రాజు, రమణ మూర్తి, టాస్క్ ఫోర్స్ ఎస్సైలు, సిబ్బందిని సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. బాబు కుమారస్వామి, నస్పూరి కుమారస్వామి అరెస్ట్ కాగా ఈ ముఠాలోని మిగతా ముగ్గురు నిందితులు జలెంధర్, రాజేందర్, ముకుంద పరార్ లో ఉన్నట్లు సీపీ ప్రకటించారు.

మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఉద్యమకారులు

ఉద్యమకారులను ఆదుకోవాలి

మంత్రి పొంగులేటిని కలిసి వినతిపత్రం ఇచ్చిన పలువురు ఉద్యమకారులు

అక్షర దర్బార్, రేగొండ: ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని రేగొండ మండలా నికి చెందిన పలువురు ఉద్యమకారులు మంత్రులకు వినతి పత్రం అందజేశారు. శనివారం మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క భూపాలపల్లి జిల్లాలోని మైలారం గ్రామంలో ఐటీ కారిడార్ ప్రారంభోత్సవానికి రాగా వారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యమకా రులపై కేసులు కొట్టివేసి, వారికి గుర్తింపు కార్డులు, ఫించన్, ఫ్రీ బస్ పాస్ కార్డులు ఇవ్వాలని వారు కోరారు. కార్యక్ర మంలో ఉద్యమ జేఏసీ కన్వీనర్ పున్నం రవి, ఎంపిటిసి మైస భిక్షప తి, పట్టెం శంకర్, గోగుల అశోక్ రెడ్డి, సామర్ల శ్రీనివాస్, కానుగంటి శ్రీనివాస్, గుర్రాల సుమన్ రెడ్డి, పత్తి బుచ్చిరెడ్డి, జంగిటి రాజు, ముదురు కోళ్ల సుధాకర్, గండి చిన్న తిరుప తి గౌడ్, సోమిడి మోహన్ రావు పాల్గొన్నారు.

కరెంటు షాక్ తో రైతు మృతి

అక్షర దర్బార్, రేగొండ: విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన ఘటన రేగొండ మండలం రూపి రెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసు కుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం రూపిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పంచగిరి రమేష్ (36) అనే రైతు తన పొలంలో నాటు వేసేందుకు సమ్మయ్య కుంట కట్టపై ఇనుప గొర్రుతో నడుస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ లైన్ కు తగిలి కరెంట్ షాక్ తో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేగొండ ఎస్సై ఎన్. రవికుమార్ తెలిపారు. రమేష్ మృతితో గ్రామంలో ఒక్కసారిగా విషాదఛా యలు అలుముకున్నాయి. రమేష్ మృతికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణమని చేతికి అందే విధంగా కిందికి విద్యుత్ వైర్లు ఉండడం వల్లే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

మద్యం సేవించి వాహనాలను నడపొద్దు

దుగ్గొండి రూరల్ సీఐ బూర రాజగోపాల్

అక్షర దర్బార్, దుగ్గొండి: మద్యం సేవించి వాహనాలను నడపొ ద్దని దుగ్గొండి రూరల్ సీఐ బూర రాజగోపాల్ అన్నారు. శనివారం వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిలో గిర్నిబాయి వద్ద పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ ఈ సందర్భంగా దుగ్గొండి సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు వాహనాలకు అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపితే కేసు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

పరామర్శ..

అక్షర దర్బార్, తొర్రూరు : మండలంలోని ఫత్తేపురం, పోలేపల్లి గ్రామాల్లో మృతి చెందిన ఏనుగంటి రమేష్ తండ్రి ఏనుగంటి నారాయణ, పులి యాకన్న కుటుంబాలను శనివారం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకులు పెదగాని సోమన్న గౌడ్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పరామర్శించారు. కార్యక్రమాల్లో గ్రామ అధ్యక్షులు సోమలింగం, ఆకుల రవి, పులి రాజ్ కుమార్, పులి మురళి, మందపురి కుమార్, పెద్ది ప్రవీణ్ ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, చెన్నారావుపేట : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం చెన్నారావు పేట మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో ఎత్తిపోతల పథకాన్ని స్థానిక అధికా రులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో సంజీవని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏటుకూరి రాయన్న-శాంతమ్మ దంపతుల జ్ఞాపకార్థం రూ. 25 లక్షలతో పాకాల వాగు నుండి మాసూరు గుట్టల వరకు రెండు కిలోమీటర్ల పొడువు నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని ఆయన ప్రారంభించారు. ధాత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫాథర్ ఎటుకురి రఫేల్ గతంలో 50 దళిత కుటుం బాలకు ఇళ్ళు, ఎకరం భూమి ఇవ్వడం జరిగింద న్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపెల్లి రవీందర్ రావు, మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, కాంగ్రెస్ మండల నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి, కేతిడి వీరారెడ్డి, తొగరు చెన్నారెడ్డి, సాధు మధు సుధన్ రెడ్డి, కర్నాటి పార్వతమ్మ, మంద యాకయ్య గౌడ్, నన్నెబొయిన రమేష్ యాదవ్, మంచాల సదయ్య, సిద్దన రమేష్, తప్పెట రమేష్, తూటి పావని రమేష్, భద్రు నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎటుకురి జయరాజు, భూక్య భాస్కర్, అమీరొద్దీన్, బండి హరీష్, రూపిక శ్రవణ్ కుమార్, మజ్జిగ రాంబాబు, బాలజోజి, కుమారస్వామి బొంత శ్రీను, కుండె కుమారస్వామి, చెవ్వ వెంకటేశ్వర్లు, లక్క విజేందర్, షేక్ ఫయాజ్, సురేష్, నర్సయ్య గౌడ్, పులిశేరు రాజేందర్, చిందం కుమార్, కుమారస్వామి, బాలు నాయక్, బానోత్ రమేష్, నాని, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

మెహందీ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సిద్ధార్థ హైస్కూల్లో మెహందీ వేడుకలు

అక్షర దర్బార్,తొర్రూరు : పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్లో శనివారం మెహందీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినుల చేతులకు గోరింటాకు పెట్టుకొని గాజుల సవ్వడి సందడి చేశారు. గౌరీ మాతకు ప్రత్యేక పూజలు చేసి పాటలు పాడారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వరరావు మాట్లాడుతూ.. గోరింటాకు పెట్టుకోవడం భారతీయ సమాజం లోని అన్ని కుల, మతాల మహిళలు సౌభాగ్యంగా సాంప్రదాయ కంగా భావిస్తారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ముత్తినేని జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

రామోజీనాయక్ కు ఘన సన్మానం

మహబూబాబాద్ : మహబూబాబాద్ పట్టణంలోని వేల్పుల సత్యనగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో చాలా ఏండ్లుగా పనిచేసి ప్రస్తుతం మహబూబాబాద్ మండలం లోని ఎంపీపీఎస్ సోమ్లాతండాకు బదిలీపై వెళ్లిన ఉపా ధ్యాయుడు భూక్య రామోజీనాయక్ కు ఎంఈఓ భూక్య పోల్ చంద్ నాయక్ ఘనంగా సన్మానించారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలోని వేల్పుల సత్య నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఎంఈఓ పాల్గొని ఉపాధ్యాయుడు రామోజీనా యక్ సేవలను కొనియాడి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఎస్ రాణి, గర్ల్స్ కాంప్లెక్స్ హెచ్ఎం ఆరుద్ర వెంకటేశ్వర్లు, సెక్రటరీ హాలీ యానాయక్, హనుమంతుని గడ్డ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు బానోతు బాలానాయక్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రామోజీనాయక్ సన్మానిస్తున్న ఉపాధ్యాయులు